
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 21-12-2025 సంపుటి : 1 సంచిక : 101 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## 'మా బలగాలు యుద్ధక్షేత్రమంతటా ముందుకు వెళ్తున్నాయి.



యుద్ధక్షేత్రంలో మా బలగాలు దూసుకెళ్తున్నాయి

ఏడాది చివరికల్లా వ్యూహాత్మకంగా మరిన్ని విజయాలు

వార్షిక మీడియా భేటీలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడి

మాస్కో: ఉక్రెయిన్‌లో ఆశించిన సైనిక లక్ష్యాలను సాధిస్తామన్న నమ్మకం తనకు ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రష్యా బలగాలు మిగతా 2లో

## దారుణాలకు పాల్పడే వ్యక్తులు అమెరికాలో అడుగుపెట్టేందుకు అనర్హులు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌గా మిగతా 2లో

## రగిలిన ఢాకా: 27 ఏళ్లలో తొలిసారి ఆగిపోయిన పత్రికా ప్రచురణ

ఉస్మాన్ హది హత్యతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు

ఆగ్రహంతో రగిలిపోయిన నిరసనకారులు

ఢాకాలోని రెండు అగ్రశ్రేణి పత్రికా కార్యాలయాల దగ్ధం



ఇది పత్రికా స్వేచ్ఛపై జరిగిన క్రూరమైన దాడిగా, చరిత్రలోనే 'చీకటి రాత్రి'గా 'ప్రొథోమ్ ఆలో' ఎడిటర్ అభివర్ణన బంగ్లాదేశ్‌లో ఓ యువ నాయకుడి హత్యకు ప్రతీకారంగా మిగతా 2లో

## రెవెన్యూలో ప్రజల సంతృప్తి పెరగాలి



- అవినీతి ఆరోపణలు రాకుండా పనిచేయండి
- సర్వీసు సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం
- 'రెవెన్యూ' సంఘాలకు మంత్రి అనగాని హామీ

క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న రెవెన్యూ, సర్వే ఉద్యోగులపై తీవ్ర అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజా ఫిర్యాదుల విషయంలో సంతకాల కోసం ఎందుకు ఒత్తిడి చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగని ఎక్కడైనా నిబంధనకానీ, ఉత్తర్వులు కానీ ప్రభుత్వం ఇచ్చిందా? అని ప్రశ్నించారు. అవినీతికి తావులేకుండా పనిచేసి ప్రజా సంతృప్తి స్థాయిని మిగతా 2లో

## ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి
# పరిమితం చేస్తారా?

**గొప్ప నాయకులకు కులాలను ఆపాదించవద్దు**

**పొట్టి శ్రీరాములును ఒక కులానికి పరిమితం చేయడంపై ఆవేదన**

**ఉభయగోదావరి జిల్లాల్లో అమరజీవి జలధార ప్రాజెక్టుకు శంకుస్థాపన**

**రూ.3,050 కోట్ల వ్యయంతో సురక్షిత తాగునీటి పథకం**

బూర్గుల, పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకున్న ఉపముఖ్యమంత్రి

మహనీయులకు, గొప్ప నాయకులకు కులాలను అంటగడితే మనం ఎప్పటికీ భారతీయులుగా ఎదగలేమని, కేవలం కులాల సమూహంగానే మిగిలిపోతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

అంబేద్కర్, గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి వారు అందరి కోసం ఆలోచించిన గొప్పవారని, వారిని కులాలకు అతీతంగా చూడాలని సూచించారు.


గతంలో తాను పొట్టి శ్రీరాములు జయంతి నాడు నివాళులు అర్పించేందుకు వెళ్తే, ఆయన విగ్రహం ఒక ఆర్యవైశ్య సత్రం వద్ద ఉందని చెప్పారని, ఆ రోజు తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని గుర్తుచేసుకున్నారు.

తెలుగు ప్రజలందరి కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తిని ఒక కులానికి, నెల్లూరు జిల్లాకు పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రవ్యాప్తంగా 5 జిల్లాల్లో 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు.

ఈ ప్రాజెక్టుకు 'అమరజీవి' అని పేరు పెట్టడానికి బలమైన కారణం ఉందని వివరించారు

రాష్ట్రవ్యాప్తంగా 5 జిల్లాల్లో 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 'అమరజీవి' అని పేరు పెట్టడానికి బలమైన కారణం ఉందని వివరించారు.



మహనీయులకు, గొప్ప నాయకులకు కులాలను అంటగడితే మనం ఎప్పటికీ భారతీయులుగా ఎదగలేమని, కేవలం కులాల సమూహంగానే మిగిలిపోతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. మిగతా 2లో

## కలెక్టర్ల వైఫల్యం కాదు.. అది మీ వైఫల్యమే



- కలెక్టర్లు సరిగా పని చేయడం లేదంటే అది సీఎం చంద్రబాబు వైఫల్యమేనని మాజీ మంత్రి, వైయస్సార్‌సీపీ నేత, పేర్ని నాని ధ్వజమెత్తారు.
- ప్రభుత్వ నిర్ణయాలకు కలెక్టర్లు కేవలం డెలివరీ మెకానిజమ్ మాత్రమే అని, వారికి దిశానిర్దేశం చేసేది సీఎం అనే విషయం చంద్రబాబు గుర్తుంచుకోవాలన్నారు.
- తన వైఫల్యాలు, తప్పులను అధికారులపై వేసి, సీఎం చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

కలెక్టర్లు సరిగా పని చేయడం లేదంటే అది సీఎం చంద్రబాబు వైఫల్యమేనని మిగతా 2లో

## ముందు ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై సీఎం, డిప్యూటీ సీఎం దృష్టి సారించాలి"

**చంద్రబాబు సర్కార్ చేతకానితనం ఇది'**

ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకుల భూ కబ్జాలతో వైజాగ్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు.

విశాఖ, అనకాపల్లిలో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు భయపడే పరిస్థితి ఉందన్నారు.



ఎమ్మెల్యేలు, అధికార పార్టీ నాయకుల భూ కబ్జాలతో వైజాగ్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ, అనకాపల్లిలో పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లు భయపడే పరిస్థితి ఉందన్నారు. భూ వివాదాలు, సివిల్ సెటిల్‌మెంట్లలో మిగతా 2లో

## రాజ్యాంగ పీఠిక, ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో అవకాశాల్లో సమానత్వమే




అణగారిన వర్గాల కోసం పనిచేయాలి

అణగారిన, బలహీన వర్గాల వారి కోసం పనిచేయాలన్న ఆసక్తి, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న యువతకు ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

అణగారిన, బలహీన వర్గాల వారి కోసం పనిచేయాలన్న ఆసక్తి, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న మిగతా 2లో

## మంగళగిరితో పోటీ... ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరిస్తున్నా

**నీకు మెంటార్ గా ఉంటా.. నీ ఫోన్ నెంబరు ఇవ్వు!**

సమాజంలో మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు

మీరు నాకు మెంటర్ అవుతారా అని అడిగిన విద్యార్థికి లోకేశ్ అంగీకారం

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ

జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటన



అభివృద్ధిలో, పార్టీ బలోపేతం చేసే విషయంలో మంగళగిరి నియోజకవర్గంతో పోటీ పడతామంటూ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చేసిన సవాల్‌ను తాను మనస్ఫూర్తిగా స్వీకరిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి మిగతా 2లో

## ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదు



- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్
- పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని మండిపడ్డారు.
- ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. మిగతా 2లో

## అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో
# రాజీనామా చేయించు

**'రెండున్నర సంవత్సరాలు ఓపిక పట్టండి'**

**ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచింది**

**తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుంది**

66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చెప్పారన్న కేటీఆర్

అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు రావాలని సవాల్

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్లలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదన్న కేటీఆర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు.

రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు.

నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు.సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కనీసం 10 సీట్లు కూడా గెలవలేదని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో విజయం సాధించిందన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి కాబట్టి, ఎన్నికల నాటి విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని కేటీఆర్ సూచించారు.



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో 66 శాతం ప్రజలు కాంగ్రెస్‌తోనే ఉన్నారని రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ఆయన తప్పుబట్టారు. నిజంగా అంత మద్దతు ఉంటే, బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అప్పుడు తెలంగాణ ప్రజానీకం ఎవరి వైపు ఉందో తెలుస్తుందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో మిగతా 2లో

## అయినవోలు మల్లికార్జున స్వామి జాతరను విజయవంతం చేయాలి



- హన్మకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో జరపనున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల జాతరను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు
- హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అయినవోలు మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు

హన్మకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలో జరపనున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల మిగతా 2లో

## 'మా బలగాలు యుద్ధక్షేత్రమంతటా ముందుకు వెళ్తున్నాయి.

యుద్ధక్షేత్రంలో ముందుకు సాగుతున్నాయని ఆయన ప్రకటించారు. ఇప్పటికే వ్యూహాత్మకంగా పైచేయి సాధించాయని, ఈ ఏడాది చివరి నాటికి మరిన్ని ప్రాంతాలను కైవసం చేసుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌పైకి దండెత్తి దాదాపు నాలుగేళ్లవుతున్న సందర్భంగా ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఆయన వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్‌కాల్స్‌కు సైతం నేరుగా లైవ్‌లో సమాధానాలిచ్చారు. ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ యుద్ధానికి ముగింపు పలికేలా తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్న వేళ పుతిన్ ఏం మాట్లాడుతారా అని పరిశీలకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2022 ఆరంభంలో పెద్ద ఎత్తున దండెత్తి వచ్చిన రష్యా బలగాలను చాలా చిన్నదైన ఉక్రెయిన్ ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టగలిగినప్పటికీ, రాన్రానూ అత్యంత భారీ రష్యా ఆర్మీ, అధునాతన ఆయుధ సంపత్తి ముందు తలొంచక తప్పలేదు. రష్యా బలగాలు యుద్ధ క్షేత్రంలో మెరుపు వేగంతో చొచ్చుకుపోలేకున్నా, క్రమంగా పైచేయి సాధిస్తూ ముందుకు సాగుతున్నాయి.దీనిపై పుతిన్ మాట్లాడుతూ.. 'మా బలగాలు యుద్ధక్షేత్రమంతటా ముందుకు వెళ్తున్నాయి. ఒక్కో చోట వేగంగా, మరోచోట నెమ్మదిగా వెళ్తున్నాయి. మొత్తమ్మీద శత్రువు వెనక్కి మరలుతున్నాడు'అని పేర్కొన్నారు. ఈ సంక్షోభానికి మూల కారణాలను పరిష్కరించేందుకు శాంతియుతమైన ఒప్పందం కోసం తాము సిద్ధంగా ఉన్నామన్నారు. స్తంభింపజేసిన రష్యా ఆస్తుల్ని విక్రయించి, ఆ సొమ్మును ఉక్రెయిన్‌కు సాయంగా ఇవ్వాలంటూ పశ్చిమదేశాలు చేస్తున్న ప్రయత్నాలను పుతిన్ తప్పుబట్టారు. దీనిని పశ్చిమ దేశాలు సాగిస్తున్న దోపిడీగా అభివర్ణించారు. యూరోజోన్‌పై వ్యాపార, పారిశ్రామికవేత్తలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తుందన్నారు.ఇదిలా ఉండగా.. ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక అవసరాల కోసం వడ్డీలేని రుణాన్ని అందించడానికి యురోపియన్ యూనియన్ (ఈయూ) నాయకులు అంగీకరించారు. 2026-27 సంవత్సరానికి ఉక్రెయిన్‌కు 90 బిలియన్ యూరోల సాయం చేసేందుకు ఈయూ కట్టుబడి ఉందని కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌లో వెల్లడించారు. ఈ ఒప్పందానికి రావడానికి ఈయూ నాయకులు తీవ్రంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ.. ఈయూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశం ముందున్న బడ్జెట్ లోటును ఇది పూడుస్తుందని, తమ దేశ రక్షణను బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు.

## దారుణాలకు పాల్పడే వ్యక్తులు అమెరికాలో అడుగుపెట్టేందుకు అనర్హులు.

ప్రసిద్ధి చెందిన గ్రీన్‌కార్డ్ లాటరీను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా.. తొమ్మిది మంది గాయపడ్డారు. అదే సమయంలో ఎంఐటీ ప్రొఫెసర్ హత్యకు గురయ్యారు. ఈ దుర్ఘటనకు కారణం పోర్చుగీస్ జాతీయుడు క్లాడియో నేవెస్ వాలెంటే (48)నని అమెరికా పోలీసులు గుర్తించారు. వాలెంటే అమెరికాలోకి ప్రవేశించేందుకు గ్రీన్ కార్డ్ లాటరీని అస్త్రంగా ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఈ క్రమంలో హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోమ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఇలాంటి దారుణాలకు పాల్పడే వ్యక్తులు అమెరికాలో అడుపెట్టేందుకు అనర్హులు. అందుకే, అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకు ఖూజ×ూ గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేస్తోంది' అని తెలిపారు. గ్రీన్‌కార్డ్ కేటాయింపులు ఇలా ప్రతి సంవత్సరం 50వేల గ్రీన్‌కార్డులను అమెరికాలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న దేశాల అభ్యర్థులకు కేటాయిస్తారు. వీటిలో ఎక్కువగా ఆఫ్రికా దేశాల అభ్యర్థులు ఉంటారు. 2025 లాటరీకి దాదాపు 2 కోట్ల మంది దరఖాస్తు చేశారు. వారిలో కుటుంబ సభ్యులను కలుపుకొని 1,31,000 మందిని ఎంపిక చేశారు. పోర్చుగీస్ పౌరులకు కేవలం 38 స్లాట్లు మాత్రమే లభించాయి.

### రగిలిన ఢాకా: 27 ఏళ్లలో తొలిసారి ఆగిపోయిన పత్రికా ప్రచురణ

వందలాది మంది ఆందోళనకారులు సృష్టించిన విధ్వంసం దేశ రాజధాని ఢాకాను వణికించింది. దేశంలోని రెండు ప్రతిష్ఠాత్మక దినపత్రికలైన 'ప్రొథొమ్ ఆలో', 'ది డైలీ స్టార్' కార్యాలయాలపై పెట్రోల్ బాంబులతో దాడి చేసి, నిలువునా దహనం చేశారు. ఈ భయానక పరిస్థితుల కారణంగా 27 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా 'ప్రొథొమ్ ఆలో' పత్రిక ప్రచురణను నిలిపివేసింది.స్థానిక యువజన నాయకుడు, 32 ఏళ్ల షరీఫ్ ఉస్మాన్ హది తన ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతుండగా డిసెంబర్ 12న గుర్తుతెలియని దుండగులు ఆయన తలపై కాల్పులు జరిపారు. తీవ్ర గాయాలపాలైన ఆయనను మెరుగైన చికిత్స కోసం సింగపూర్‌లోని ఆసుపత్రికి తరలించగా, ఈ నెల 18న అక్కడ మృతి చెందారు. ఈ వార్త తెలియగానే ఆయన మద్దతుదారులు ఆగ్రహంతో రగిలిపోయారు. వందలాది మంది ఒక్కసారిగా ఢాకా వీధుల్లోకి వచ్చి, తమ నాయకుడి హత్యకు మీడియానే కారణమంటూ ప్రచారం చేస్తూ విధ్వంసానికి తెగబడ్డారు.ఈ దాడిపై 'ప్రొథొమ్ ఆలో' ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సజ్జద్ షరీఫ్ తీవ్ర ఆవేదనతో స్పందించారు. "మా జర్నలిస్టులు ప్రాణభయంతో వణికిపోయారు.

## రెవెన్యూలో ప్రజల సంతృప్తి పెరగాలి

పెంచాలని సూచించారు. ప్రజల సంతృప్తిస్థాయి పెరిగితే.. రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో మాట్లాడి ఉద్యోగుల సర్వీసు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ రెవెన్యూ, సర్వే ఉద్యోగ సంఘాలు, వాటి సంయుక్త కార్యాచరణ కమిటీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి అనగానిని కలిశారు. తమకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రీ సర్వే పనుల్లో ఉండే తాము ప్రతి రోజూ సచివాలయానికి వెళ్లి హాజరు వేయించుకోవడం కష్టంగా ఉందని, ఎక్కడ పనిలో ఉంటే అక్కడే హాజరు వేసుకునేలా అవకాశం కల్పించాలని విన్నవించారు. ఇతర శాఖల విధులు అప్పగిస్తున్నారని, దీనివల్ల రెవెన్యూ పనులు నిలిచిపోతున్నాయని తెలిపారు. గ్రామ సచివాలయం పరిధిలో తమకు ఓ కంప్యూటర్‌ను ఏర్పాటు చేస్తే 'ఈ-ఆఫీస్' ఫైలు పనులు చేసుకుంటామన్నారు. తమవి 'టెక్నికల్ పోస్టులు'గా గుర్తించాలని సర్వే ఉద్యోగ సంఘం నేతలు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి సిబ్బందిపై అవినీతి ఆరోపణలు ఎందుకొస్తున్నాయని ప్రశ్నించారు. గ్రామ సచివాలయల్లో ప్రజలు రెవెన్యూ అంశాల్లో పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇస్తే సర్వేయర్, వీఆర్వోల సంతకాలు, ఇన్షియల్ కావాలని ఎందుకు ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఇలా చేయమని ఏ రూల్‌లో ఉంది? మీరెందుకు ఇలా చేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు.

## కలెక్టర్ల వైఫల్యం కాదు.. అది మీ వైఫల్యమే

మాజీ మంత్రి, వైయస్సార్‌సీపీ నేత, పేర్ని నాని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్ణయాలకు కలెక్టర్లు కేవలం డెలివరీ మెకానిజమ్ మాత్రమే అని, వారికి దిశానిర్దేశం చేసేది సీఎం అనే విషయం చంద్రబాబు గుర్తుంచుకోవాలన్నారు. తన వైఫల్యాలు, తప్పులను అధికారులపై వేసి, సీఎం చంద్రబాబు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కలెక్టర్లు, ఎస్పీల సమావేశం పేరుతో సీఎం చేసింది పాలనా సమీక్ష కాదని, ఒక కాలక్షేప కార్యక్రమం అని తేల్చి చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో పేదలకు మెరుగైన వైద్యం దూరం చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆక్షేపించారు. సీఎం చంద్రబాబుగారు రెండు రోజుల పాటు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను పిలిచి వారిని దాదాపు 20 గంటలు కూర్చోబెట్టారు. ఈ సమావేశంలో పాలనా సమీక్ష జరగాల్సిన చోట, అధికారులు ఎలా ఉండాలి.

### ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని మండిపడ్డారు. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు.

### అయినవోలు మల్లికార్జున స్వామి జాతరను విజయవంతం చేయాలి

జాతరను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు.శనివారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అయినవోలు మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జనవరి 13 నుండి మార్చి 19 వరకు మల్లికార్జున స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వృథా జలాల వాడకంపై అభ్యంతరం ఎందుకు?

బంగాళాఖాతంలో కలిసిపోతున్న గోదావరి వృథా జలాలను దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వాడుకుంటామంటే ఎవరికి ఏ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి ఆయన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో శ్రమశక్తి భవన్‌లో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మంత్రి నిమ్మల మాట్లాడారు. 'ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరపాలి. ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు అందరూ బాగుండాలనేదే సీఎం చంద్రబాబు అభిమతం. తెలంగాణలోని అంతర్గత రాజకీయ పరిస్థితుల నేపథ్యం పోలవరం- నల్లమల్ల సాగర్ వివాదానికి కారణమై ఉండవచ్చు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, సీతమ్మ సాగర్ తదితర ప్రాజెక్టుల నిర్మాణంలో ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ అడ్డు పడలేదు. అలాంటప్పుడు దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ వృథా జలాలను వాడుకుంటామంటే సహకరించాల్సిన అవసరం ఉంది' అని నిమ్మల తెలిపారు.

## ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?

అంబేద్కర్, గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి వారు అందరి కోసం ఆలోచించిన గొప్పవారని, వారిని కులాలకు అతీతంగా చూడాలని సూచించారు. గతంలో తాను పొట్టి శ్రీరాములు జయంతి నాడు నివాళులు అర్పించేందుకు వెళ్తే, ఆయన విగ్రహం ఒక ఆర్యవైశ్య సత్రం వద్ద ఉందని చెప్పారని, ఆ రోజు తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజలందరి కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తిని ఒక కులానికి, నెల్లూరు జిల్లాకు పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా 5 జిల్లాల్లో 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 'అమరజీవి' అని పేరు పెట్టడానికి బలమైన కారణం ఉందని వివరించారు. తెలుగువారంతా ఏకం కావాలని ముఖ్యమంత్రి పదవిని త్యాగం చేసిన బూర్గుల రామకృష్ణారావు, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తనకు ఎంతో ఇష్టమైన నాయకులని, వారి త్యాగాలను స్మరించుకుంటూనే ఈ పథకానికి ఆ పేరు పెట్టినట్లు స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకంలో భాగంగా రూ. 7,910 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. ఉదయం నిడదవోలు నియోజకవర్గం పెరవలి వద్ద జరిగిన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల్లో సుమారు రూ. 7,910 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నామని, దీని ద్వారా దాదాపు 1.21 కోట్ల మంది ప్రజల దాహార్తిని తీర్చడమే తమ లక్ష్యమని ప్రకటించారు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు ఈ ప్రాజెక్ట్ శాశ్వత పరిష్కారం చూపుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి డెల్టా ప్రాంతంలోని ఐదు జిల్లాలు (తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, ఏలూరు, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ) ప్రయోజనం పొందనున్నాయి. కేవలం గోదావరి జిల్లాల కోసమే రూ. 3,050 కోట్లను కేటాయించారు. ధవళేశ్వరం, బొబ్బర్లంక, వేమగిరి వద్ద గోదావరి జలాలను సేకరించి, అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో శుద్ధి చేసి పైప్‌లైన్ల ద్వారా ప్రతి ఇంటికీ సరఫరా చేయనున్నారు. జల్ జీవన్ మిషన్ నిధులతో చేపడుతున్న ఈ బృహత్తర ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ పథకానికి ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జ్ఞాపకార్థం 'అమరజీవి జలధార' అని పేరు పెట్టడం విశేషంఅలాగే గత అసెంబ్లీ ఎన్నికలై సమయంలో తనపై వచ్చిన ఆరోపణలపై పవన్ స్పందిస్తూ.. తాను జనసేన పార్టీ పెట్టి 10 సంవత్సరాలు పూర్తి అయిందని, గత ఎన్నికల్లో తాను టికెట్లు అమ్ముకున్నానని తీవ్రంగా విమర్శించారని గుర్తు చేశారు. కానీ తాను కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం తాను ఈ నిర్ణయం తీసుకున్నాని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. అలాగే ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కొందరు గుండాగిరి చేస్తున్నారని అలాంటి వారి ఆటలు కట్టించేందుకు తమకు రెండు రోజుల చాలని, కాళ్లు, చేతులు తీసేస్తే ఆకు రౌడీలు దారిలోకి వస్తారని, ఇలాంటివారికి సీఎం యోగీ ట్రీట్మెంట్ కరెక్ట్ అని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.అలాగే మాజీ సీఎం జగన్, వైసీపీ నేతల బెదిరింపులపై స్పందిస్తూ.. తాను వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడే భయపడలేదని, ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు తిరిగి వెళ్లననే వచ్చేవాడినని గుర్తు చేశారు. అలాగే గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాతో పాటు ఇతర దేశాల్లో ఉండి తాము అధికారంలోకి రాగానే అంతుచూస్తామని బెదిరిస్తున్నారని, అలాంటి వారిని తాము ఎట్టిపరిస్థితుల్లో బయపడమని, వారిని అధికారంలోకి రాకుండా చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.అలాగే తాము చేసే పనులపై విమర్శించేవారు విమర్శించవచ్చని, కానీ దానికి ఓ లిమిట్ ఉంటుందని, ఆ గీత దాటితే అలాంటి వారికి ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలో మాకు తెలుసని ఈ మేరకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని అన్నారు. అలాగే మాజీ సీఎం జగన్ కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నాడని ఇది ఎంతవరకు సమంజసమని తీవ్ర స్థాయిలో పవన్ కల్యాణ్ విరుచుకుపడ్డారు. అడ్డగోలిగా ఏది పడితే అది చేస్తామని అంటే.. చూస్తూ ఊరుకోమని, తాను ఈ వ్యాఖ్యలను ఎంతో వేదనతో చెబుతున్నానని ఎవరికి ఎలాంటి చికిత్స అందించాలో తమకు తెలుసని ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## అదే నిజమైతే 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కనీసం 10 సీట్లు కూడా గెలవలేదని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో విజయం సాధించిందన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి కాబట్టి, ఎన్నికల నాటి విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలను గెలుచుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్‌పై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలుపును చూసి కాంగ్రెస్ ఆందోళన చెందుతోందని ఆయన అన్నారు. ఓటమి పాలైన అభ్యర్థులు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మార్చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామని చెబుతున్నారని విమర్శించారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని ఎద్దేవా చేశారు. స్వార్థపూరిత పదవుల కోసం వారు పాకులాడుతున్నారని ఆరోపించారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడటమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. సర్పంచ్ అయినా, ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని సూచించారు. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని, వాటిని ఆపే అధికారం ముఖ్యమంత్రితో సహా ఎవరికీ లేదని తేల్చి చెప్పారు.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు వచ్చినప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మాదిరిగానే పోరాడదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జనవరిలో ఎన్నికలు వస్తే ఆ దిశగా ముందుకు సాగుదామని, లేదంటే బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, కొత్త గ్రామ, మండల, జిల్లా కమిటీలను వేసుకుందామని తెలిపారు. యువతకు, సీనియర్లకు సమానంగా అవకాశాలు కల్పిద్దామని ఆయన పేర్కొన్నారు.బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఎటువంటి నోరు విప్పకుండానే 33శాతం సీట్లను గెలుచుకున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మద్దతులో గెలిచిన సర్పంచ్‌లను సిరిసిల్లలో కేటీఆర్ సన్మానించారు. దీనిలో భాగంగా మాట్లాడుతూ.. ' ఎన్నికలు లేనట్లయితే జనవరి మాసంలో కొత్త సభ్యత్వాలను నమోదు చేసుకుందాం. ప్రతి ఒక్కరూ సభ్యత్వంలో తమ పాత్ర పోషించాలి. రాష్ట్రంలో 66 శాతం గెలిచాం అని ముఖ్యమంత్రి అబద్ధం ఆడుతున్నాడు. 66 శాతం ప్రజలు నీవైపు ఉంటే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలతోని దమ్ముంటే రాజీనామా చేయించు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,పోచారం శ్రీనివాస్ కాంగ్రెస్లో చేరామని గతంలో బాహటంగానే చెప్పారు, ఇప్పుడేమో కాంగ్రెస్లో చేరలేదంటున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మరియు స్పీకర్‌ను చూస్తుంటే జాలి కలుగుతుంది. ఏ పార్టీలో ఉన్నామో కూడా చెప్పుకోలేని పరిస్థితి వచ్చింది. ఇది కూడా ఒక బతుకేనా?, గడ్డి పోచలాంటి పదవి కోసం సూరు పట్టుకొని గబ్బిలం వేలాడినట్లు వేలాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలలో ఎన్ని కుతంత్రాలు చేసినా ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంత బెదిరించినా రాజ్యాంగ బద్ధంగా ఫైనాన్స్ కమిషన్ ద్వారా గ్రామాలకు వచ్చే నిధులు ఎవరు ఆపలేరు. రెండున్నర సంవత్సరాలు ఓపిక పట్టండి మల్లీ కేసీఆర్ ప్రభుత్వంలో బ్రహ్మాండంగా అభివృద్ధి జరుపుకుందాం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ముందు ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై సీఎం, డిప్యూటీ సీఎం దృష్టి సారించాలి"

ఎమ్మెల్యేలను కట్టడి చేయలేకపోవడం ప్రభుత్వం చేతకానితనం అంటూ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు.కలెక్టర్లు, ఎస్పీలకు క్లాస్ పీకడం వల్ల ప్రయోజనం ఉండదు. సామంత రాజుల్లా చెలరేగిపోతున్న ఎమ్మెల్యేలకు క్లాస్ పీకి, యాక్షన్ తీసుకుంటేనే దారికి వస్తారు. ముందు ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై సీఎం, డిప్యూటీ సీఎం దృష్టి సారించాలి" అంటూ గుడివాడ అమర్‌నాథ్ హితవు పలికారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్సార్సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమానికి విశేష స్పందన వచ్చింది. చంద్రబాబు తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అన్ని వర్గాల ప్రజలు ముందుకొచ్చి కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టి, 7 కాలేజీలను పూర్తి చేయడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని నిర్ణయించడంపై ప్రజలు మండి పడుతున్నారు.కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వెనుక భారీ అవినీతి దాగి ఉందన్న వైఎస్సార్‌సీపీ వాదనను ప్రజలు అర్థం చేసుకున్నారు. గత మా ప్రభుత్వం నిర్మించిన కాలేజీలు, ఆస్పత్రులతో పాటు ఆయా ఆస్పత్రుల పరిధిలో ఉన్న వందల కోట్ల విలువ చేసే భూములను కాజేయాలన్న కుట్రతోనే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.సంపద సృష్టిస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఒక వైపు ఏడాదిన్నరలోనే రూ. 2.66 లక్షల కోట్ల అప్పు చేయడమే కాక, మెడికల్ కాలేజీల రూపంలో జగన్ సృష్టించిన వేల కోట్ల విలువైన సంపదను ప్రైవేటుకి అప్పనంగా ధారాదత్తం చేస్తున్నాడు. ఇది చాలదన్నట్టు ఆయా కాలేజీల్లో పనిచేసే స్టాఫ్‌కి రెండేళ్లపాటు జీతాలు చెల్లించే పేరుతో ప్రజా సంపదను దోచిపెడుతున్నాడు. కుడి చేతితో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుకి రాసిచ్చి, జీతాల రూపంలో ఒక్కో ఏడాది ఇచ్చే దాదాపు రూ.800 కోట్ల సొమ్మును ఎడమ చేత్తో వారి నుంచి లాక్కుంటున్నాడు. తన దోపిడీ కుట్రలను యథేచ్ఛగా అమలు చేయడానికి నిస్సిగ్గుగా పార్లమెంట్ స్థాయీ సంఘం నివేదికను కూడా వక్రీకరించేస్తున్నాడు. కిక్ బ్యాక్‌ల కోసం తాను ఎంతకైనా దిగజారుతానని చెప్పకనే చెబుతున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను విని వాటికి పరిష్కారం చూపే ఈ ప్రజావాణి కార్యక్రమం నిజమైన ప్రజా పరిపాలనకు ప్రతిరూపమన్నారు. దేశంలో ఇంత సమర్థంగా ప్రజా గోడు విని పరిష్కరిస్తున్న కార్యక్రమం ఎక్కడా లేదని తెలిపారు. ఇప్పటివరకు అందిన ప్రజావాణి దరఖాస్తుల్లో 74% సమస్యలు పరిష్కారమవడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.ఈ క్రమంలో కృషి చేసిన అధికారులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాంకేతిక సహకారంతో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేయడం ద్వారా మరింత పారదర్శకంగా ప్రజావాణి కొనసాగుతుంది. ప్రజల మేలు కోసం రాష్ట్రంలోని ప్రతి వ్యవస్థ పనిచేయడం మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## మంగళగిరితో పోటీ... ఎమ్మెల్యే సవాల్‌ను స్వీకరిస్తున్నా

నారా లోకేశ్ ప్రకటించారు. ప్రేమతో ప్రజల మనసులను గెలుచుకుంటూ, వారితో మమేకమై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆదిరెడ్డి కుటుంబాన్ని జీవితంలో మర్చిపోలేనని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. "చంద్రబాబు గారిని 53 రోజుల పాటు అక్రమంగా ఇదే రాజమండ్రి జైలులో బంధించినప్పుడు ఆదిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచింది. శాసనసభలో నా తల్లిని అవమానించినట్లే, ఆదిరెడ్డి భవానీ గారిని కూడా అవమానించారు. ఎన్నో ఇబ్బందులు పెట్టినా, జై తెలుగుదేశం నినాదానికే ఆ కుటుంబం కట్టుబడింది. నాడు, నేడు, ఎప్పుడూ టీడీపీ కూడా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుంది" అని లోకేశ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును తన కుటుంబ సభ్యుడిలా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుందని లోకేష్ తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తుచేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి హామీలను అమలు చేస్తున్నామని వివరించారు. 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి 16 వేల ఉపాధ్యాయ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని చెప్పారు. "ఏపీకి బ్రాండ్ చంద్రబాబు నాయుడు గారే. ఆయన నాయకత్వం వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి," అని అన్నారు.

'వైనాట్ 175' అన్నారు... ఇప్పుడు 'టీమ్ 11'కే పరిమితం అయ్యారు!

రాష్ట్రంలో ఓ సైకో ఇంకా అరెస్టులు చేస్తానని బెదిరిస్తున్నాడని, అలాంటి బెదిరింపులకు భయపడేది లేదని లోకేశ్ పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "53 రోజులు మా నాయకుడిని జైల్లో పెట్టి ఏం సాధించారు? మీ కంటే ముందు చాలా మంది పెద్ద మాటలు మాట్లాడారు, వారి పరిస్థితి ఏమైందో గుర్తుంచుకోవాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు" అని హెచ్చరించారు. 'వై నాట్ 175' అన్నవారు ఇప్పుడు 'టీమ్ 11'కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. కుప్పం, హిందూపురంలాగే రాజమండ్రిని కూడా టీడీపీకి కంచుకోటగా మార్చాలని, చరిత్ర సృష్టించాలన్నా, తిరగరాయాలన్నా అది టీడీపీతోనే సాధ్యమని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కూటమి పార్టీల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు జరుగుతాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "కూటమి మధ్య నో క్రాస్ ఫైర్, నో మిస్ ఫైర్, నో విడాకులు. వచ్చే 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వమే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.సమాజంలో మనం ఆశించే మార్పు రావాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. రాజకీయాలపై ఆసక్తి ఉన్న యువతకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన 'హలో లోకేశ్' ముఖాముఖి కార్యక్రమంలో ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా స్పందించారు.

## రాజ్యాంగ పీఠిక, ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో అవకాశాల్లో సమానత్వమే




యువతకు ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల ప్రభుత్వ ఉద్యోగులు మరింత సునిశితంగా వ్యవహరిం చాలన్నారు. లింగ పరంగా వివక్ష చూపకుండా, సునిశితంగా వ్యవహరిం చేందుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హైదరాబాద్ లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్ పర్సన్ల జాతీయ సదస్సును భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవకాశాల్లో సమానత్వ ఆదర్శాన్ని అనుసరించడం మాత్రమే కాదు, ఫలితాల్లో సమానత్వ లక్ష్యాన్ని సాధించేందుకూ పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అభ్యర్థులు నిజాయితీ, సచ్ఛీలతకు పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాజ్యాంగంలోని ఒక భాగాన్ని పూర్తిగా సేవలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లకే మన రాజ్యాంగ నిర్మాతలు కేటాయించారన్నారు. కేంద్రం, రాష్ట్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర, వాటి విధులకు రాజ్యాంగ నిర్మాతలు ఎంతటి ప్రాధాన్యమిచ్చినది దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు.సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం..హోదాలోనూ, అవకాశాల్లోనూ సమానత్వం అనే మన రాజ్యాంగ నిర్వహణలో అత్యంత కీలకమని రాష్ట్రపతి వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పీఠిక, ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో అవకాశాల్లో సమానత్వమే ప్రాథమిక హక్కు, ప్రజా సంక్షేమాన్ని పెంపొందించడానికి ఒక సామాజిక వ్యవస్థను నెలకొల్పేలా ప్రభుత్వాన్ని నిర్దేశించే ఆదేశిక సూత్రం..ఇది పబ్లిక్ ఇది పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. అవకాశాల్లో సమానత్వం అనే ఆదర్శాన్ని అనుసరించడం మాత్రమే కాకుండా.. ఫలితాల్లోనూ సమానత్వమనే లక్ష్యాన్ని సాధించడానికి కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కృషి చేయాలని రాష్ట్రపతి అన్నారు. సమానత్వాన్ని, న్యాయాన్ని ప్రోత్సహిస్తూ.. మార్పులకు ప్రతినిధులుగా కమిషన్లు పనిచేస్తాయని వ్యాఖ్యానించారు. శాశ్వత కార్యనిర్వాహక వర్గం అంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎంపిక చేసిన ప్రభుత్వోద్యోగుల ద్వారానే.. పాలన ప్రక్రియకు నిష్పాక్షికత, అవిచ్ఛిన్నత, స్థిరత్వం లభిస్తాయని రాష్ట్రపతి వ్యాఖ్యానించారు. సమగ్రత, సునిశిత త్వం, శాశ్వత కార్యనిర్వాహక వర్గంగా సేవలందించగల సివిల్ సర్వెంట్ల సామర్థ్యం... జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రజా కేంద్రీకృత విధానాల అమలులో ఇవి అత్యంత ప్రధానమైన వన్నారు. తాము నియమించుకునే అభ్యర్థుల నిజాయితీకి, సమగ్రతకు పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఆమె పేర్కొన్నారు. నిజాయితీ, చిత్తశుద్ధి అత్యంత ప్రధానమైనవని, వాటి విషయంలో రాజీ పడటానికి వీల్లేదని అన్నారు. నైపుణ్యాలు, సామర్థ్యాల లేమిని అభ్యసన కార్యక్రమాలు, పలు ఇతర వ్యూహాల ద్వారా అధిగమించవచ్చుని.. కానీ సమగ్రత లోపించడం వల్ల ఎదురయ్యే తీవ్రమైన సవాళ్లను అధిగమించడం సాధ్యం కాకపోవచ్చని ఆమె చెప్పారు.ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా, అపారమైన వైవిధ్యం కలిగిన దేశంగా ఉన్న భారత్‌కు అన్ని స్థాయుల్లో అత్యంత సమర్థమైన పాలనా వ్యవస్థలు అవసరమని రాష్ట్రపతి అన్నారు. త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగానూ మనం ముందుకు సాగుతున్నాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు తమ బాధ్యతలను ఎప్పటికప్పుడు నెరవేరుస్తాయనీ, సివిల్ సర్వెంట్లను ఎంపిక చేసి, దిశానిర్దేశం చేసి, భవిష్యత్ సన్నద్ధంగా తీర్చిదిద్దుతాయని ధీమా వ్యక్తం చేశారు.

# ఇచ్చట అన్ని రకాల రిజిస్ట్రేషన్ చేయబడును.

**- మామూళ్లు ఇస్తే ఎలాంటి రిజిస్ట్రేషనైనా చేయబడును.**
**- రైతులను దోచుకుంటున్న సత్తెనపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయం సిబ్బంది.**
**- ఫీజు టు ఫీజు వసూలు చేస్తున్న వైనం**
**- అధిక రేట్లకు స్టాంపులు విక్రయం.**

మీ పోలం.. ఖాళీ స్థలాలు. భవనాలైనా సర్వేనెంబర్ తప్పుందా.. రిజిస్ట్రేషన్ చేయడానికి సరైన పత్రాలు లేవా.. ఏం పర్వాలేదు మామూలు ఇస్తే చాలు క్షణాల్లో రిజిస్ట్రేషన్ అయిపోతాయ్ ఆలసించిన ఆశ భంగం త్వరపడండి ఇదే మంచి అవకాశం ఇదేంటి ఇలా జరిగిద్దా అని అనుకుంటున్నారా..? పల్నాడు జిల్లా సత్తెనపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో మాత్రం అక్షరాల ఇలానే జరుగుతుందిని చర్చించుకుంటున్నారు...మరి కొద్ది రోజుల్లో స్థానిక రిజిస్టార్ పదోన్నతపై బదిలీ అవుతుండడంతో... దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకునే విధంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. దీంతో రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రజలు ఒకపక్క బెంబేలెత్తుతుండగా.. మరొకపక్క ఇదే అవకాశాన్ని అందిపుచ్చుకొని వక్రమార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటు సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తోంది.ఇటీవల సత్తెనపల్లి మండలంలోని పలు గ్రామాలలో అక్రమ రిజిస్ట్రేషన్ నేపథ్యంలో కేసులు పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయి.. ఓ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో సాక్షాత్తు ప్రస్తుత రిజిస్టారే పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన విషయం చర్చనీయాంసమైంది.

**అంతా ఆ రఘురాఘవుడి మహిమా.**

వివిధ రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చేవారు ముందుగా రఘు రాఘవుడ్ని కలవాల్సిందే.. నిబంధనల ప్రకారంగా అన్ని పత్రాలు ఉన్నప్పటికీ.. చిన్న చిన్న లోపాలు చూపించి ఫిజ్ టు ఫీజ్ ఇస్తే గాని రిజిస్ట్రేషన్ చేయని పరిస్థితి. సర్వే నెంబర్ తప్పున్నా.. పూర్వాజిత ఆస్తులు., అసైన్డ్, చుక్కల భూములు రిజిస్ట్రేషన్



సమయంలో వారు చెప్పినంత డబ్బులు ఇస్తే వెంటనే ఆ పనైనట్టే బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా కార్యాలయంలో ఎంతో గోప్యా సమాచారమైనా డబ్బులు ఇస్తే ఇస్తే చాలు రెండో కంటికి తెలియకుండా పత్రాల రూపంలో అందజేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇబ్బంది పడుతున్న రైతులు రియల్టర్లు**

కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ... ఉన్నతాధికారుల ఉదాసీనత వెరసీ రిజిస్ట్రేషన్ల విషయంలో అందినకాడికీ దండుకుండటంతో రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఫీజ్ టూ ఫీజ్ మాముళ్లు ఇవ్వాల్సి ఉండటంతో రిజిస్ట్రేషన్ కి రావాలంటే బయపడుతున్నారు. ఇదిలా డాక్యుమెంట్ విక్రయించేవారు నిబంధనలను విరుద్ధంగా ఎక్కువ వసూలు చేస్తున్నారు.. ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులు ఈవైపు కన్నెత్తి చూడకపోవటం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రిజిస్ట్రేషన్ జరుగుతున్న అక్రమాలను వెలికి తీసి అధిక వసూలకు పాల్పడుతున్నా వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇబ్బందులు పడకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు (డిసెంబర్ 20, 2025) అనకాపల్లి జిల్లాలో విస్తృతంగా పర్యటన



స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం: కశింకోట మండలం తాళ్లపాలెంలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం పారిశుద్ధ్య పనుల్లో పాల్గొంటారు.వాజ్పేయి విగ్రహావిష్కరణ: అనకాపల్లి ఫ్లైఓవర్ సర్కిల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరిస్తారు.పారిశుద్ధ్య కేంద్రం పరిశీలన: తాళ్లపాలెం సమీపంలోని బంగారయ్యపేటలో గల సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ను ఆయన తనిఖీ చేస్తారు.తాళ్లపాలెం గ్రామంలో నిర్వహించే ప్రజావేదిక బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.విద్యార్థులతో ముఖాముఖి చర్చలు జరుపుతారు. అలాగే, నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ అంశంపై చర్చించేందుకు సుమారు 30 మంది మత్స్యకారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమవుతారు.పార్టీ శ్రేణులతో భేటీ: ఉగ్గినపాలెంలో నియోజకవర్గస్థాయి తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతంపై సమీక్ష నిర్వహిస్తారు. సీఎం చంద్రబాబు ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి హెలికాప్టర్లో బయలుదేరి, రాత్రికి తిరిగి నివాసానికి చేరుకుంటారు

# ఏపీ లోని గ్రామపంచాయతీలు, మండల జిల్లా పరిషత్తులకు 15 వ ఆర్థిక సంఘం నిధులు 998 కోట్లు విడుదల చేయండి






ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్యాలయంలో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందించిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కేంద్రం 2025-2026 వ ఆర్థిక సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధులు రెండవ విడత అక్టోబర్ లో విడుదల చేయవలసి ఉన్నదని కానీ నేటి వరకు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపలేదని నిధులు త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర వ్యాప్తంగా 13,340కి పైగా గ్రామపంచాయతీలు, స్థానిక సంస్థలు ఉన్నాయి చాలా గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులు నిధులు లేక జీతభత్యాలు, గ్రీన్ అంబాసిడర్ జీతాలు విద్యుత్ బకాయిలు, పెండింగ్ బిల్లులు చెల్లించ లేకుండా ఉన్నారని తెలిపారు కావున నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి స్థానిక సంస్థలకు రావాల్సి ఉన్నందున త్వరగా విడుదల చేయాలని ప్రధానమంత్రి కార్యాలయంలో అందించిన లేఖలో డాక్టర్ జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఢిల్లీలో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులను పంపిస్తూ ఉందన్నారు అక్టోబర్ లో రావలసిన 15 వ ఆర్థిక సంఘం రెండో విడత రూపాయలు 1000 కోట్ల కు పైగా నిధులను కూడా త్వరగా పంపిస్తే పెండింగ్ బిల్లులు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయి అన్నారు

# ఢిల్లీలో కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు..



రాజధాని అమరాతి నగరాన్ని దేశంలోని వేర్వేరు నగరాలతో అనుసంధానించేలా జాతీయ రహదారుల నెట్వర్క్ ను కలపాలని సీఎం కోరారు..కృష్ణానదిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 6 లేన్ల ఐకానిక్ వంతెన నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని విన్నవించారు...

# ప్రజల ప్రాణాలతో నదిలో చెలగాటం.

**- ఫిట్నెస్ లేదంటూ పడవలను సీజ్ చేసిన అధికారులు ..**
**- ఇలాంటివి సీజ్ లు కొత్తేమి కాదంటూ నడుపుతున్న పడవలు.**
**- చోద్యం చూస్తున్న ఉన్నత అధికారులు..**


అచ్చంపేట: నదీ పరివాహక ప్రాంతంలో ఫిట్నెస్ లేకుండానే పడవ ప్రయాణం జరుగుతుందని స్థానిక ప్రజలు ప్రయాణికులు తెలిపారు. జడ్పీ సీఈవో ఆదేశాల మేరకు అచ్చంపేట మండలంలో గతవారం క్రితం ఫిట్నెస్





లేని పడవలకు నోటీసులు ఇచ్చి సీజ్ చేశారు. మరుసటి రోజు నుంచి మామా" అనిపిస్తూ ఓవర్ లోడ్ తో ఎలాంటి సేఫ్టీలు లేకుండా కృష్ణా నదిలో పడవ ప్రయాణం కొనసాగుతుంది. అనుమతులు లేకుండా నదిలో ప్రయాణం కొనసాగిస్తున్న పడవ యాజమాన్యాలపై తమ చర్యలు తీసుకోవాలని సీజ్ చేసిన ప్రదేశాల్లో కొత్త పడవలను ఏర్పాటు చేసి నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసులు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజల కోరారు. మండల అధికారులకు మామ" అనిపిస్తూ కొన్ని ప్రదేశాల్లో ఇష్టారాజ్యంగా పడవలు తిప్పుతున్నారని స్థానిక ప్రజలు తెలిపారు. గింజపల్లి పరిసర ప్రాంతంలో తిరిగే పడవ ఇంజన్ చెడిపోయి గత మాసంలో కిలో మీటర్ మీద కొట్టుకుపోయిన సంఘటన మరువక ముందే ఫిట్నెస్ లేని పడవలను నదిలో ఓవర్ లోడ్ తో ప్రయాణం చూపిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. పోలీసులు రెవెన్యూ అధికారులు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో సీజ్ చేసిన పడవలు యధాతథంగా అదే స్థానంలో నిత్యం గుంపులు గుంపులుగా జనాన్ని ఎక్కించుకొని ప్రయాణం చేస్తుంటే సీజ్ చేసిన అధికారులు ఏం చేస్తున్నారు. ఉన్న అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



త్రినేత్ర వైద్యాలయ ట్రస్ట్,భక్త కన్నప్ప కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలోని గాండ్ల వీధి రామాలయం ఆవరణలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు,భక్త కన్నప్ప కంటి వైద్యశాల వైద్యుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు, పదిమందికి కంటిలో శుక్లాలు ఉన్నట్టు గుర్తించారు,ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది టి.జయచంద్రప్ప, ఎం.భవానీ , ఎస్ఎస్ఎఫ్ కార్యకర్తలు వరలక్ష్మి ,గంగరాజు,వైశాలి, ముని కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా పోలీస్ పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్

రేప్ కేసులో నిందితుడిని నడిరోడ్డుపై నడిపించి, కోర్టులో హాజరుపరచిన పొన్నూరు టౌన్ పోలీసులు,

పొన్నూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కాలనీలో నివాసముంటున్న మహిళపై జరిగిన ఘోర అత్యాచార నేరానికి సంబంధించి, నిందితుడిని అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పొన్నూరు టౌన్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పొన్నూరు టౌన్ సీఐ శ్రీ వీరా నాయక్ గారు హెచ్చరించారు. ది.18.12.2025 రాత్రి సమయంలో నల్లమోతు వర కుమార్ (వయస్సు: 19 సంవత్సరాలు), చింతలపూడి గ్రామం, పొన్నూరు మండలం అనే నిందితుడు అక్రమంగా ఒక మహిళ నివాసంలోకి చొరబడి, కత్తితో ఆమెను బెదిరించి, గాయాలు కలిగించి, బలవంతంగా అత్యాచార నేరానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై 237/2025, 64(1), 329(4), 118(1) - కింద కేసు నమోదు చేసి, పొన్నూరు టౌన్ సీఐ శ్రీ వీరా నాయక్ గారి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.??



లిదర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్

# పంచాయతీల ఆదాయం పెంపే లక్ష్యం తొట్టంబేడు ఎంపిడిఓ సురేంద్రనాథ్



తొట్టంబేడు మండలం లోని 27 గ్రామ పంచాయతీలలో ఆదాయ వనరుల పెంపుపై ఎంపిడిఓ సురేంద్రనాథ్ , డిప్యూటీ ఎంపిడిఓలు గిరిధర్, భార్గవ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, సర్వేయర్లు, సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ పంచాయతీలలో ఇంటి పన్నులు, భవననిర్మాణ అనుమతులు చేపల చెరువు, లైసెన్స్ ఫీజు పంచాయతీల ఆదాయం పెంచుకొని స్థానిక సమస్యల పరిస్కారానికి సహకరించాలని ఇందుకు సంబందించి సర్పంచ్ లు, కార్యదర్శులు, పంచాయతీల సచివాలయ సిబ్బందికి సమగ్ర సమాచారంతో శిక్షణ ఇచ్చారు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు.మన గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు ప్రభలకుండా ఉంటాయని కార్యదర్శులకు, సిబ్బంది కి తెలియజేసారు,

# ఉపాధి హామీ స్కీమ్ వద్దు, ఉపాధి హామీ చట్టమే ముద్దు



వేలేరుపాడు మండలం :- 2025 ఉపాధి హామీ బిల్లు 197 ను ఉపసంహారించాలని,రాష్ట్రాల వాటా 10%నుండి 40% పెంచడాన్ని వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కారం వెంకట్రావు పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ మిషన్ పేరుతో ఉపాధి హామీ పథకానికి రామ్ రామ్ పలకనున్నారని పేర్కొన్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి, ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు. ఇప్పటివరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చేసి అవసరాన్ని (సప్లై ) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 22న నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా వామపక్షల పిలుపులో భాగంగా వేలేరుపాడు మండల కేంద్రంలో కూడా జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.

# యువత భద్రత, కళాకారుల జీవనోపాధి లక్ష్యంగా కార్యక్రమాలు మధుసూదన్ రెడ్డి ఘనంగా వైఎస్ జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తూ 600 మంది యువతకు హెల్మెట్లు పంపిణీ చేశారు, నిరుపేద డప్పు కళాకారులకు జీవనోపాధిని ప్రోత్సహిస్తూ 400 మందికి కొత్త డప్పుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 23 సంవత్సరాల నుంచి జగనన్న పుట్టినరోజు వేడుకలను జగన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మేమే ప్రారంభించాం.నాటి నుండి నేటి వరకు ప్రతి ఏటా సేవా దృక్పథంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నాం.యువత క్షేమంగా ఉంటేనే ఆ కుటుంబాలు బాగుంటాయి, అందుకే హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాం. అలాగే మన సంస్కృతిని చాటిచెప్పే డప్పు కళాకారులకు అండగా నిలవడం సంతోషంగా ఉంది అని అన్నారు.అనంతరం వైఎస్ఆర్సీపి అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకులు ఓడూరు గిరిధర్ రెడ్డి, వయ్యాల కృష్ణారెడ్డి, ఉన్నం వాసుదేవ నాయుడు,సుధాకర్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి,పగడాల రాజు, బ్రి సుదర్శన్ రెడ్డి,చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,గంగారి రమేష్, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోగిలి సుబ్రహ్మణ్యం, గున్నేరి కిషోర్ రెడ్డి, కూనాటి రమణయ్య యాదవ్, సిరాజ్ భాషా, బుల్లెట్ జయశ్యామ్, మున్నా రాయల్, పటాన్ ఫరీద్, ఉత్తరాజి సర్వణ కుమార్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, మునిరత్నం నాయుడు, కొల్లూరు హరి నాయుడు, పసల కృష్ణయ్య, పులి రామచంద్ర, పెరుమాల చౌదరి, సాగి రవి, షర్మిల ఠాగూర్, సునీత సింగ్ మరియు భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# నూతన మండల విద్యాశాఖ అధికారిని గా ధనలక్ష్మి

- నూతన మండల విద్యాశాఖ అధికారిని కలిసిన మండల ఉపాధ్యాయులు
- మండల మొదటి మహిళా విద్యాశాఖ అధికారిగా ధనలక్ష్మి
- కుక్కునూరు డిసెంబర్ 21
- నూతన విద్యాశాఖ అధికారిని ధనలక్ష్మి ని కలిసిన మండల ఉపాధ్యాయ బృందం....
- మండల రెండవ విద్యాశాఖ అధికారిగా గిరి భగవాన్ దాస్



ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆట మహిళా కార్యదర్శి కెచ్చల అక్కమ్మ నాయకులు కారం దారయ్య, రామలక్ష్మణ మహిళా ఉపాధ్యాయులు రాధా, కుర్సం సునీత, పాయం వరలక్ష్మి, కౌలూరి లక్ష్మి, లక్ష్మి ప్రసన్న, సీదర రాధ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు కోటి సంతకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న జగన్ సుబ్బయ్య ఆరోపణ



గడిచిన ఐదేళ్ల పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల మధ్యకు రాలేదని, పరదాల మధ్య సచివాలయానికి వెళ్లడమే తప్ప ప్రజా సమస్యలపై నేరుగా స్పందించలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో 165 స్థానాలు గెలుచుకున్నదని గుర్తు చేసిన ఆయన, గత 16 నెలల కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ'లో భాగమైన సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేశారని తెలిపారు.భవిష్యత్తు తరాలకు, ముఖ్యంగా విద్యార్థులకు బలమైన పునాది వేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే మూడేళ్లలో చదువుకున్న డిగ్రీ విద్యార్థులకు లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ఆకాంక్షతో విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రభుత్వం విజయవంతమవుతోందని సుబ్బయ్య పేర్కొన్నారు.ప్రతి నెలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ప్రజల మధ్యకు వెళ్లి గడప గడపకు తిరిగి సమస్యలను తెలుసుకొని, అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలు చూపుతున్నారని ఆయన తెలిపారు.అయితే ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని నాశనం చేసి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసిన జగన్ ఇప్పుడు 'కోటి సంతకాలు' పేరుతో మళ్లీ ప్రజల్లో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.ప్రజల అభివృద్ధే లక్ష్యంగా, రాష్ట్ర భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని ఎం. సుబ్బయ్య ఈ సందర్భంగా కోరారు.

# భీమ్గల్ మండలంలోని కృషి పబ్లిక్ హై స్కూల్ ఆధ్వర్యంలో క్రీడాకారుల ఉత్సవాలు



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో కృషి పబ్లిక్ హై స్కూల్ 69వ అర్బన్ మండల స్థాయి క్రీడోత్సవాలు ముఖ్యఅతిథిగా హాజీరైన మాజీమంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యతోపాటు క్రీడలు మానవ జీవితంలో ఒక ముఖ్యమైన భాగం అన్నారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేయగా ముఖ్యఅతిథులు గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. అనంతరం మానసిక ఒత్తిళ్లను అధిగమిస్తూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు నిత్యం క్రీడల్లో శిక్షణనిస్తూ ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భీంగల్ తాసిల్దార్ షబ్బీర్ మున్సిపల్ కమిషనర్ గంగాధర్ భీంగల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ భీంగల్ అధ్యక్షుడు నీలం రవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# బొజ్జల నారా కుటుంబాల దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసిన లోకేష్



రాజమండ్రి వేదికగా నిర్వహించిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా బొజ్జల సుధీర్ రెడ్డిపై లోకేష్ వ్యక్తం చేసిన ఆత్మీయత, నమ్మకం అక్కడున్న నేతలు, కార్యకర్తలను భావోద్వేగానికి గురి చేసింది.ఈ సందర్భంగా మాట్లాడిన నారా లోకేష్, "నాకు సొంతంగా అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు లేరు. కానీ వాసుని చూసినా, రామ్మోహన్ నాయుడు చూసినా, బొజ్జల సుధీర్ రెడ్డిని చూసినా నా సొంత తమ్ముడిని చూసిన భావన కలుగుతుంది" అంటూ వ్యాఖ్యానించారు. ఆయన మాటలు సభలో హర్షాతిరేకాలకు దారి తీశాయి.బొజ్జల కుటుంబానికి, నారా కుటుంబానికి మధ్య ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసిన లోకేష్, కష్టకాలంలో కూడా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలే తన నిజమైన బలం అని స్పష్టం చేశారు. పార్టీ కోసం త్యాగాలు చేసిన నాయకులు, కార్యకర్తలపై తనకు అపారమైన నమ్మకం ఉందని చెప్పారు.ఈ వ్యాఖ్యలపై స్పందించిన బొజ్జల సుధీర్ రెడ్డి, తనను సోదరుడిగా భావించిన నారా లోకేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నాయకుడంటే శాసించేవాడు కాదని, ఒక అన్నలా ప్రేమించే వ్యక్తి అని లోకేష్ మరోసారి నిరూపించారని ఆయన పేర్కొన్నారు.మొత్తంగా ఈ సమావేశం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ, నాయకత్వం కార్యకర్తల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలపరిచిన సందర్భంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# పోలియో నిర్మూలన లక్ష్యంగా రాజుల కండ్రిగలో ర్యాలీ

ఏర్పేడు మండలం మడిబాక గ్రామ పంచాయతీ రాజుల కండ్రిగలో పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆదివారం నిర్వహించే పోలియో కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని మడిబాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కడివెల్ల చెంగల్ రాజు కోరారు.సర్పంచ్ మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం అంటే ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసి, వ్యాధిని నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన భారీ టీకా కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. .ఏ ఎన్ ఎం. హైమావతి, ఆశా వర్కర్ వెంకటమ్మ, అంగన్వాడి వర్కర్ పద్మిని, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

